


# సంస్కృతీ ఎటు నీ పయనం?

ఆదోని లలిత

ఉదయం ఆరు గంటల సమయం. రాఘవేంద్రరావు ఇంట్లో సుప్రభాతం వినిపిస్తోంది. రాఘవేంద్రరావు వసారాలో కూర్చుని పేపరు చదువుతున్నాడు. కళ్ళు అక్షరాలను చదువుతున్నాయన్న మాటేగానీ, అతని మనస్సు క్రితం రోజు సాయంకాలం ఇంట్లో జరిగిన విషయాన్నే నెమరు వేసుకుంటోంది.

అతని భార్య గాయిత్రి పెరట్లో తులసి కోటకు పూజచేసి, మామూలు ప్రకారం ప్రదక్షిణ చేస్తోంది. ప్రదక్షిణ చేస్తున్నప్పుడు కాళ్ళు ముందుకు సాగుతున్నా ఆలోచనలు మాత్రం వెనకకు సాగుతున్నాయి.

రాఘవేంద్రరావు కుమారుడు రమేష్ తన బి.ఇ. ఫైనల్ ఇయర్ పుస్తకాలను ముందేసుకుని చదువుతున్నాడు హాలులో. చదువుతున్నదాని మీద మనసు లగ్నమవటం లేదు. యాంత్రికంగా చదువుతున్నట్లనిపించింది. క్రితం రోజు సాయంకాలం ఇంట్లో జరిగిన రభస అతని మనస్సు నింకా వీడలేదు.

రాఘవేంద్రరావు తల్లి జానకమ్మ ఇంకా పూజామందిరం నుండి బయటకు రాలేదు. ఆమె కూడా దేవునికి మనఃస్ఫూర్తిగా దండం పెట్టుకోలేక పోతోంది.

ఇందరి మనస్సుల ప్రశాంతతను పాడుచేసిన రాఘవేంద్రరావు కూతురు రమ్య మాత్రం నిశ్చింతగా ఇంకా పడుకుంది. గాయిత్రి అప్పటికే కూతురును రెండుసార్లు లేపింది. రెండవసారి లేపబోతూ ఆప్యాయంగా "రమ్యా! లే తల్లీ..." అంటూ మోకాళ్ళ దాకా తొలగిన నైటీని సర్దబోయింది. రమ్య అసహనంగా తల్లి చేతిని తోసి అటు తిరిగి పడుకుంది. ఆదివారం కావటం వల్ల గాయత్రి కూతురుని మరలా లేపే ప్రయత్నం చేయలేదు.

రమ్య అటు తిరిగి పడుకుందన్న మాటే కాని మరిక నిద్ర పట్టలేదు. మనస్సు నిండా అసహనం. ఇంట్లో అందరి మీదా కోపం. ముందు రోజు జరిగిన సంఘటన, తద్వారా తమ ఇంట్లో జరిగిన మాటల పోరాటం ఆమె మనస్సులో మెదిలాయి...

రమ్య కాలేజీ నుండి బస్సు దిగి ఇంటికి వస్తున్నపుడు, ఇద్దరబ్బాయిలు తనను వెంబడిస్తున్నట్టుగా అనిపించింది. ఇద్దరు తన వెనుక, తనకు చాలా దగ్గరగా నడిచి వస్తున్నారు. తను ఒకసారి వెనుదిరిగి కొంచెం సీరియస్‌గా చూసింది. అందులో ఒకడు వెకిలిగా నవ్వి "బ్యూటీఫుల్ 38" అన్నాడు. మరొకడేమో... "జీన్స్‌తో మరీ పిటపిటలాడాతుందిరా!" అన్నాడు. తను అసలే దుడుకు స్వభావం గలది. వారి మాటలకు మండిపోతూ చేయెత్తే లోపల అక్కడి నుండి పరుగెత్తారు ఈల వేస్తూ....

రమ్య మనసు కోపంతో మండిపోయింది. అదే మూడ్‌లో ఇల్లు చేరి పుస్తకాలను టేబుల్‌పైన విసిరి, విసురుగా వెళ్ళి ఛెయిర్‌లో కూర్చుంది. హాలులో కూర్చుని మాట్లాడుకుంటున్న తల్లి దండ్రి, అన్న, నాన్నమ్మ ఒకరి మొహాలొకరు చూసుకున్నారు. రాఘవేంద్రరావు ముందుగా కలుగజేసుకుని "ఏం జరిగిందమ్మా?" అన్నారు.

"ఏం జరిగిందా? ఇంకా ఏం జరగాలి? నేనెప్పట్నుంచి నాకు బైక్ కావాలని అడుగుతున్నా డాడీ? నాకు బైక్ వుంటే ఇంటి నుండి కాలేజీకు, కాలేజీ నుండి ఇంటికి స్ట్రెయిట్‌గా వెళ్తాను, వస్తాను. ఈ రోడ్లమ్మట నడవటం, బస్ స్టాపింగ్స్‌లో వెయిట్ చేయటం, ఆ తరువాత బస్సులో పడే ఇబ్బంది... ఇవన్నీ వుండగా. ఎక్కడికెళ్ళినా వెధవ మూక. మ్యానర్స్ లేకుండా ఫాలో అవటం, ఇష్టమొచ్చినట్లు అసభ్యంగా కామెంట్స్ పాస్ చేయటం. ఈ రోజు వస్తుంటే ఏమయిందనీ... బ్లడీ బ్రూట్స్... ఒకడు 'బ్యూటీఫుల్ 38' అంటాడా! మరొకడు 'జీన్స్ మరీ పిటపిటలాడుతుం'దంటాడా! ఎంత ధైర్యం, పళ్ళు రాలగొడదామనుకున్నాను. చేయెత్తేంతలో పరుగు తీశారు, పైగా ఈల వేస్తూ" అంటూ ఆవేశంగా చెప్పుకుపోయింది రమ్య. ఇలాంటిదేదో జరుగుతుందని వారందరికీ తెలుసు.

తమ మనమరాలిని చూసి ఎవడో అంత మాటన్నందుకు జానకమ్మ మనస్సుండలేక "అమ్మడూ రమ్యా! నే చెబితే నీకు కోపమొస్తుందిగానీ, ఆడపిల్లలకు ఆ డ్రస్సులేంటమ్మా? జీన్సులని, టీ షర్టులని... నువ్వు ఆ జీన్సు, టీ షర్టూ వేసుకోకుండా వుంటే వాళ్ళంత మాట అనేవాళ్ళా?" అంది. ఆ మాటకు రమ్య మరీ రెచ్చిపోయి, "నీ ఉద్దేశ్యమేంటి నాన్నమ్మా? మాడ్రన్‌గా డ్రస్సు చేసుకోకుండా, చీర కట్టుకుని, బారెడు వాలుజడలో, మూరెడు పువ్వులు పెట్టుకుని కాలేజీకి వెళ్ళమంటావా?" అంది అంత సేపు ఓపిక పట్టిన గాయిత్రి.

"రమ్యా! చీర, బారెడు జడ, మూరెడు పువ్వులు అని అంత నిరసనగా అన్నావు. అసలు వాటి అందం మీ డ్రస్సుల్లో ఉందా?" ఆమె ప్రశ్నకు రమ్య తల్లి వైపు చూసింది.


అంతలో భార్య మాటలను బలపరుస్తూ....

"అవునమ్మా! అమ్మ చెప్పిన మాటలు నిజం. ఎందరో పారినర్సు మన కట్టు, బొట్టును అనుకరిస్తున్నారు. మన శాస్త్రీయ సంగీతాన్ని, నృత్యాన్ని నేర్చుకొంటున్నారు. మనమేమో మన సంస్కృతీ, సంప్రదాయాలను మరచి, పాశ్చాత్య నాగరికత వైపు పరుగులిడుతున్నాము పిచ్చిగా. మీ అమ్మమ్మ చెప్పినట్లు నీవా విధంగా డ్రస్సు చేసుకున్నందుకే వాళ్ళా విధంగా కామెంటు చేశారు. లేకుంటే అలా అనేవాళ్ళు కాదుగా..." అన్నాడు రాఘవేంద్రరావు.


"అవును డ్యాడీ! మీరు అమ్మనే సపోర్టు చేస్తారని తెలుసు" అంది రమ్య ఉక్రోషంగా.

"రమ్యా! ఇందులో మీ డాడీ నన్ను సపోర్టు చేయటమేముందమ్మా! నిజమంతే. ముందు ఆడపిల్లలకు యవ్వనం మొగ్గ తొడగ్గానే పవిట వేసేవాళ్ళు. అందమైన పువ్వు, ఆకుల మధ్య వున్నపుడు మరీ అందంగా కనిపిస్తుంది. అలానే పువ్వు లాంటి అందమైన ఆడపిల్ల సభ్యతతో కూడిన అలంకరణలో వున్నప్పుడు ఆకుల మధ్య ఉన్న పువ్వులా ఆమె అందం రెట్టింపు అవుతుంది. ఆడదాని అందం కట్టుకున్న వానికి కనుల

## గర్భవతులు కాఫీ అతిగా తాగవద్దు!



గర్భవతులైన మహిళలు ఒక వేళ కాఫీ ప్రియులై ఉంటే ఆ అలవాటును వీలైనంత వరకూ తగ్గించడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. దీని ప్రభావం గర్భస్త శిశువుపై పడే ప్రభావం ఉంది. రోజూ ఏడు కప్పులు లేదా అంతకంటే ఎక్కువ కాఫీ తాగే వారిలో మృత శిశువులు జన్మించే అవకాశం ఎక్కువగా ఉంది. అంతేకాదు నాలుగు కప్పులు తాగేవారిలో సైతం ఈ ప్రమాదం 70% ఉండే అవకాశం ఉందని బ్రిటన్‌లో జరిపిన పరిశోధనల్లో తేలింది. కాబట్టి ఆరోగ్యమైన శిశువు జన్మించాలంటే కాబోయే తల్లులు కాఫీ అలవాటును కొన్నాళ్ళపాటు త్యాగం చెయ్యక తప్పదు.






**మన రాష్ట్రంలో "అడవులు" దేనికి?**

కలప దొంగల్ని పోషించడానికి!

✻ ✻ ✻

**"టీ.వి. ఛానెల్స్" పెరిగేకొద్దీ మనలో పెరిగేది ఏది?**

"తలనొప్పి"!

✻ ✻ ✻

**భక్తునికీ, భగవంతునికీ అనుసంధానమైనది ఏమిటి?**

"ప్రసాదం"!

✻ ✻ ✻

**ఆడపిల్ల "పెళ్ళి" చేశాక మనకు మిగిలేది ఏమిటి?**

పెళ్ళికి చేసిన "అప్పు"!

✻ ✻ ✻

**"పరుగు పందాలు" దేనికి?**

ఒగుర్చుకుని కూలబడటానికి!

✻ ✻ ✻

**"పోటీ" అనేది ఎందుకు?**

ఒకరు నవ్వి, వందమంది ఏడవడానికి!

✻ ✻ ✻

**ఇంటి ముందు "ముగ్గులు" దేనికి?**

ఇంటికొచ్చేవాళ్ళు త్రొక్కడానికి!

✻ ✻ ✻

**వడ్డీ వ్యాపారిని "ఆకట్టు"కునేది?**

"తాకట్టు"!

✻ ✻ ✻

**రోడ్డుమీద "కొళాయిలు" ఎక్కువగా ఉంటే సంబరపడేదెవరు?**

పాలమ్ముకునేవాళ్ళు!

✻ ✻ ✻

**కోర్టులో "వాయిదాలు" దేనికి?**

తిరిగి, తిరిగి కాళ్ళనొప్పులతో "వాద ప్రతివాదులు" దారికొచ్చి అఘోరిస్తారని!

❋

విందును చేయాలి. అంతేకాని, అందం బహిరంగంగా చూసేవారికి నేత్రహర్షం కలిగించటానికి కాదు. మాడ్రన్‌గా డ్రస్సు చేసుకోవటంలో తప్పు లేదమ్మా! మరీ ఎక్స్‌పోజ్ చేయటమే తప్పు. ఆడదాని అందం, అలంకరణ మగవానిలో ఆరాధనను, గౌరవభావాన్ని కలిగించాలిగానీ, ఆడదాని అందం, అలంకరణ మగవాణ్ణి ఈల వేసేట్టు చేయకూడదు" అని ఇంకా ఏదో చెప్పబోతుంటే రమ్య,

"మమ్మీ! ప్లీజ్ స్టాపిట్" అని అడ్డుపడి "అయితే మీ ఉద్దేశం సభ్యత, సంస్కారం వున్న ఆడపిల్లల జోలికెవ్వరూ వెళ్ళరనా? అయితే, అన్నయ్యెందుకు మన వీధి చివర ఉన్న పద్మజను, తన మేడ మీద గది కిటికీ నుంచి క్రమం తప్పకుండా, ఆమె బయలుదేరే టైమ్‌కు అదే పనిగా చూస్తాడు, మీరన్నట్లు, ఆమె ఎప్పుడూ చీర కట్టుకుని, బారెడు జడ, మూరెడు మల్లెపూలతో వెళ్తుంటుంది. ఇది మీరు గమనించలేదు. నాకు బాగా తెలుసు. అంతెందుకు? అన్నయ్యను లేదనమనండి?" అంటూ సవాల్ చేసింది రమ్య. ఆమె మాటలకు నిజమా అన్నట్టు అందరూ రమేష్ వైపు చూశారు. అందుకు రమేష్ "అవును నిజమే. లేదని అబద్ధం చెప్పే అవసరం నాకు లేదు. పద్మజ అంటే నాకు ఇష్టం. ప్రేమ. అంతేకాదు, ఆమె అంటే నాకు ఆరాధన, ఆమె సభ్యత పట్ల నాకెంతో గౌరవం. ఆమెను చూస్తూ ఉంటాను. అంతేగాని అసభ్యంగా మాట్లాడలేదు. ఈల వేయలేదు. నేను సరైన అవకాశం కోసం ఎదురుచూస్తున్నాను. అవకాశం దొరికినపుడు ఆమెతో మాట్లాడి నా మనస్సులోని మాట చెప్పి, తనూ సమ్మతిస్తే, అందరి సమ్మతితో ఆమెను పెళ్ళాడుదామనుకుంటున్నాను. సరేనా?" అంటూ మరో మాటకు అవకాశం ఇవ్వకుండా తన పుస్తకంతో విసురుగా తన మేడ మీది గదికి వెళ్ళాడు.

రమేష్ వెళ్ళాక ఆ గదిలో ఒక్క నిముషం అంతా నిశ్శబ్దం. వాన కురిసి వెలిసినట్లయింది. నిశ్శబ్దాన్ని భంగపరుస్తూ "ఓ.కె. డాడీ! ఇక నేను మాట్లాడటం అనవసరం. మీరేం చేస్తారో నాకు తెలియదు. వారం లోపల నాకు బైక్ కావాలి. మీరెన్ని చెప్పినా, నా వేషభాషలను మార్చలేరు" అంటూ తన గదికి వెళ్ళిపోయి పడుకుంది రమ్య.

పోస్టు కార్డు కంటే కవర్‌కు వ్యాల్యూ ఎక్కువని ఆడపిల్లలు గ్రహించటం మంచిది కదూ!

❋